పత్రికాప్రకటన కాకినాడ, జూలై 19, 2018.

ప్రభుత్వం చౌకధరల దుకాణాల ద్వారా పేద ప్రజలకు సరఫరా చేస్తున్న నిత్యావసర సరుకులను సక్రమంగా అందజేయాలని జాయింట్ కలక్టర్ ఎ.మల్లిఖార్జున ఎఎస్ఓలను, ఎంఎస్ఓలను ఆదేశించారు.

గురువారంనాడు కాకినాడ కలక్టరేట్ కోర్టు హాలులో పౌరసరఫరాల శాఖ అధికారులతో నిత్యావసర సరుకుల పంపిణీ పై జాయింట్ కలక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బియ్యం, పంచదార తదితర వస్తువులను నిర్ణీత సమయంలో ప్రజలకు అందజేయాలన్నారు. ఇపోస్ మిషన్ ద్వారా సరుకులు ఇచ్చినప్పుడు వచ్చే వాయిస్ తెలుగులో ఆప్షన్ పెట్టాలన్నారు. వేలిముద్రలు వేసేటప్పుడు వారి చేతులు శుభ్రంగా ఉండాలని, చేతులు కడుగుకోవడానికి నీరు పొడి గుడ్డ సిద్ధంగా ఉంచాలన్నారు. డివైస్‌ను మురికి చేతులతో ఉపయోగించడం వలన వేలిముద్ర పడటంలేదని, డీలర్లకు ఈ విషయమై చెప్పకపోవడం వలన నిర్లక్ష్యం గోచరిస్తున్నదన్నారు. ఈ నెల 21వ తేదీన డీలర్లకు ఎఎస్ఓలు, ఎంఎస్ఓలు సమావేశం ఏర్పాటుచేసి ప్రభుత్వ ఆదేశాలు వారికి తెలియజేసి, వాటిని ఖచ్చితంగా పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. కొంత మంది బయోమెట్రిక్ స్థానంలో ఐరిష్ వాడుతున్నారని, ఐరిస్ బయోమెట్రిక్ రెండు పరికరాలు ఏర్పాటు చేయాలన్నారు. రాగులు, ముడి బియ్యం ప్రజలు అడిగితే వాటికి ఇండెంట్ పెట్టాలన్నారు. మండల స్థాయిలో విజిలెన్స్ కమిటీలు ఏర్పాటు చేయాలని ఉద్యోగులు, ఎన్‌జిఓలు, సోషల్ వర్కర్స్‌ను సభ్యులుగా నియమించాలన్నారు. లీగల్ కేసులకు సంబంధించి రిజిస్టర్ పెట్టాలని, ఎంఎస్ఓలు 15 రోజులకు రెండు, మూడు సార్లు తనిఖీలు నిర్వహించాలని, ఇన్సస్పెక్షన్ రిజిస్టర్ తప్పక నిర్వహించాలన్నారు. డిఎస్ఓ రిజిష్టర్లు చెక్ చేసి రిమార్కులు వ్రాయాలన్నారు. చౌకధరల దుకాణాల్లో డీలర్ చనిపోతే డీలర్‌షిప్ వారి భార్యకు ఇవ్వాలన్నారు. ప్రతీ నెలా నిత్యావసర సరుకుల పంపిణీ శాతం పెంచి, ప్రతీ నెలా తీసుకున్న చర్యల నివేదికను అందజేయాలని జేసి ఆదేశించారు. కొంత మంది రేషన్ తీసుకోకుండా ఆరోగ్య శ్రీ తదితర పథకాలకు ఉపయోగించుకుంటారని, అలాంటి వారి జాబితాను తయారు చేయాలన్నారు. వృత్తిరీత్యా జీవనాధారం కొరకు వలస వెళ్ళిరేషన్ తీసుకోకపోయినప్పటికి అటువంటి వారికి ప్రభుత్వ పథకాలన్ని వర్తిస్తాయని వారికి భరోసా కల్పించాలన్నారు. రేషన్ తీసుకోని వారి కార్డులు ఇన్‌యాక్టివ్ చేయాలని, చనిపోయిన వారి పేర్లు కార్డుల నుండి తొలగించాలని, ఇందుకు డిఎస్ఓ బాధ్యత తీసుకొని చర్యలు తీసుకోవాలన్నారు.

**ప్రయోగాత్మకంగా ఇంటింటికీ రేషన్ :**

జిల్లాలో ఇంటింటికీ రేషన్ పంపిణీని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని జాయింట్ కలెక్టరు మల్లిఖార్జున తెలిపారు. కరప మండలం ఉప్పలంక శివారు మొండి, తాళ్ళరేవు మండలం పత్తిగొంది గ్రామంలోని మూలపాలెం, రామాజినగర్‌లలో రేషన్ సరఫరా చేయడం జరుగుతుందని, ఇది విజయవంతమైతే దీనిని జిల్లా అంతటా అమలు చేస్తామన్నారు. డీలర్‌లు కార్డుదారులతో మర్యాదగా మాట్లాడాలని, తీసుకున్న సరుకులకు రశీదులు ఇవ్వాలని ఆయన సూచించారు.

అనంతరం పౌరసరఫరాల శాఖ చే ముద్రించిన ప్రతీ ఒక్కరికీ ఆహార భద్రతమరియు పౌష్టికాహారం ప్రభుత్వ లక్ష్యం అనే పోస్టర్‌ను జాయింట్ కలక్టర్ మల్లిఖార్జున ఆవిష్కరించారు. ఈ పోస్టర్‌ను ప్రతీ చౌకధరల దుకాణా ముందు ప్రచారం నిమిత్తం ఏర్పాటు చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో డిఎస్ఓ పి.ప్రసాదరావు, సివిల్ సప్లయిస్ డిఎం ఇఎన్ జయరామ్, ఎఎస్ఓ పి.సురేష్, ఎంఎస్ఓలు తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )